News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :60 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణకు రూ.1000కోట్ల పెట్టుబడులు..

సీఎం రేవంత్‌రెడ్డితో జపాన్ కంపెనీ ఒప్పందం

- ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్
- ఏర్పాటుకు జపాన్ దిగ్గజ సంస్థ సంసిద్ధత
- సీఎం రేవంత్ జపాన్ పర్యటనలో సంస్థ ఒప్పందం



తెలంగాణలో భారీ పెట్టుబడు లు పెట్టేందుకు జపాన్ కు చెందిన కంపెనీలు ముం దుకు వచ్చాయి. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో పలు కంపెనీలు ఒప్పందం కుదుర్చుకు న్నాయి.జపాన్ కు చెందిన ప్రముఖ వ్యాపార దిగ్గజ మారుబెనీ కంపెనీ.. దాదాపు రూ.1000కోట్ల ప్రారంభ పెట్టుబడితో హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయనుంది. గురువారం (ఏప్రిల్ 17) టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దశలవారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచస్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు,

వివరాలు 2లో..




## భూ భారతి చట్టం

# దేశానికే రోల్ మోడల్

తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతం


- ఆఫీసర్లే ప్రజల వద్దకు వచ్చి
- భూ సమస్యలు పరిష్కరిస్తరు
- ఒక్క పైసా చెల్లించాల్సిన అవసరం లేదు
- రాష్ట్రంలోని రైతులందరికీ భద్రత కల్పిస్తం
- జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- 'ధరణి'తో ప్రజలను గోస పెట్టిండ్రు
- బీఆర్ఎస్ లీడర్లు జ్ఞానోదయం చేసుకోండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ డ్డి

వివరాలు 2లో..

భూ సమస్యల శాశ్వత పరిష్కారాని కి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం (ఏప్రిల్ 17) పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా హాజరై పొంగులేటి మాట్లాడారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతా భావం తొలగించి.. జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యిందన్నారు. ఇది గుర్తించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా భూభారతి-2025 చట్టాన్ని తీసుకొచ్చిందని స్పష్టం చేశారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి

## కాంగ్రెస్‌ది త్యాగాల చరిత్ర

- పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి
- ధర్నాలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి




దేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. 'నేషనల్ హెరాల్డ్' కేసులో కాంగ్రెస్

వివరాలు 2లో..

## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

- ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్
- కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన
- విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఏర్పాటు గాథను పిల్లలకు చెప్పాలని సూచన

వివరాలు 2లో..



## పుప్పాలగూడలో ఐటీ హబ్

450 ఎకరాల్లో ఏర్పాటు, 5 లక్షల మందికి ఉపాధి
డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన మంత్రుల కమిటీ నిర్ణయం




ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో పుప్పాలగూడ పరిసరాల్లో మొదటిదశలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. దీని ద్వారా హైదరాబాద్ ప్రగతి మరింత వేగవంతమవుతుందని పేర్కొంది. గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి

వివరాలు 2లో..

## పిటిషన్లపై తేలేదాకా... తుది నియామకాలను ఖరారు చేయొద్దు

- సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగించొచ్చు
- గ్రూప్-1పై టీజీపీఎస్సీకి హైకోర్టు మధ్యంతర ఆదేశాలు
- కంప్యూటర్ లాగ్డ్ హిస్టరీ వివరాలివ్వాలని ఉత్తర్వులు
- మార్కులు తగ్గిన అభ్యర్థినీ ప్రతివాదిగా చేయాలని సూచన



టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను కొనసాగించవచ్చుని, నియామకపత్రాలను మాత్రం జారీ చేయొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మెయిన్స్ మూల్యాంకనం తీరుపై దాఖలైన పిటిషన్‌లపై తేలే దాకా తుది నియామకాలను ఖరారు చేయవద్దంది. అభ్యర్థుల డేటా నమోదుకు సంబంధించిన కంప్యూటర్ లాగ్డ్ హిస్టరీ సమర్పించాలని,

వివరాలు 2లో..

## నేను హోంమంత్రిని అయినా మా అమ్మాయి భద్రత పట్ల ఆందోళనగానే ఉంటుంది

- విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమం ప్రారంభం.
- హాజరైన హోంమంత్రి అనిత
- ఆడపిల్లల భద్రతపై మాట్లాడిన హోంమంత్రి



సమాజంలో మహిళలు, ఆడపిల్లల భద్రతపై నెలకొన్న పరిస్థితుల పట్ల ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాను రాష్ట్ర హోంమంత్రి అయినప్పటికీ, తన పిల్లలు బయటకు వెళ్తే వారి భద్రత

వివరాలు 2లో..

## 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

## 'ఏయ్ మోదీ' అంటూ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

- బ్రిటిష్ వాళ్లకే భయపడని పార్టీ కాంగ్రెస్ అన్న అద్దంకి దయాకర్
- మోదీ, అమిత్ షా కేడీలు అంటూ ధ్వజం
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం మీద కక్ష కట్టారని ఆరోపణ



వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...

బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు



- ఎంతోమంది నియంతలకు ప్రజలు గుణపాఠం చెప్పారన్న కేటీఆర్
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో మరో ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి విదేశాల్లో జల్సాలు చేస్తుంటే ప్రజలు ఆక్రోశిస్తారని వెల్లడి

తమకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని ఆయన అన్నారు. ఎందరో నియంతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగుస్తున్న ఉచ్చు


- దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన కేసులో కదలిక
- వాదనల్లో సహకరించేందుకు ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



కాకినాడకు చెందిన దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని.. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి, డోర్ డెలివరీ చేశారన్న నేరారోపణలపై నమో దైన కేసులో కదలిక వచ్చింది. ఈ కేసు విచారణకు సంబంధించి ప్రాసిక్యూ షన్‌కు సహకరించేందుకు రాజమహేంద్రవరానికి చెందిన న్యాయవాది, పౌరహక్కుల నేత ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

వివరాలు 2లో..

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి



- విచారణకు వస్తానని సిట్ అధికారులకు తెలిపిన విజయసాయిరెడ్డి
- విజయసాయి విచారణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన సిట్ అధికారులు
- తాను ఈరోజు విచారణకు రావడం లేదని సమాచారం పంపిన విజయసాయి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ సాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికా రులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని

వివరాలు 2లో..

# భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్

- మొదటి పేజి తరువాయి
సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు, ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి ధరణి– పోర్టల్?తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని.. ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా అర్థమయ్యే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందన్నారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని అసహనం వ్యక్తం చేశారు. గతంలో 18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్– బీ పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి.. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా.. గ్రామాల్లోకే ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి రోజుకు రెండు మండలాల చొప్పున అధికారులు పర్యటించి భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

# తెలంగాణకు రూ.1000కోట్ల పెట్టుబడులు..

- మొదటి పేజి తరువాయి
అందుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధులు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5వేల కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలల్లో మారుబేని కంపెనీ పెట్టుబడులు పెట్టనుంది. విదేశీ పెట్టుబడులు, స్కిల్ డెవలప్ మెంట్ , ఉపాధి అవకాశాల సృష్టించాలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మారుబేని ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

**మారుబేని కంపెనీ గురించి..**

మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. మారుబేని కంపెనీ తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపటం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్క్ ఇదే. మారుబేని కంపెనీ ప్రాజెక్టుతో దాదాపు 30వేల మందికి ప్రత్యక్ష , పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.

# వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగుస్తున్న ఉచ్చు

- మొదటి పేజి తరువాయి
కాకినాడలో 2022 మే 19న సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. తన మాజీ డ్రైవర్‌ను తానే హత్య చేశానంటూ అనంత ఉదయభాస్కర్ (అనంతబాబు) అంగీకరించినట్లుగా అప్పటి ఎస్పీ వెల్లడించారు. తరువాత ఆయన్ను జైలుకు తరలించారు. నిందితుడు అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధి కావడంతో ఈ కేసు దర్యాప్తును నీరుగార్చేందుకు కొందరు పోలీసులు చక్రం తిప్పారు. ఈ క్రమంలో మధ్యంతర బెయిల్ పొందిన అనంతబాబు రెండేళ్లుగా బయటే తిరుగుతున్నారు. నిరుపేదలైన సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు నూకాలమ్మ, సత్యనారాయణ మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు.

**సమగ్ర విచారణ అవసరం..**

ఈ హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబుతోపాటు మరికొందరి ప్రమేయం ఉందన్న ఆరోపణలున్నాయి. దానికి బలం చేకూర్చేలా.. హత్య జరిగినప్పుడు.. అంతకుముందు, తరువాత నిందితుడు తన ఫోన్ నుంచి ఎవరెవరితో మాట్లాడారో పోలీసులు తేల్చలేదు. ఘటనా స్థలంలో ఎవరున్నారో గూగుల్ టేక్అవుట్, టవర్ లోకేషన్, సీసీ ఫుటేజీలతో గుర్తించలేదు. ఘటన జరిగినప్పుడు ఎమ్మెల్సీ వెంట ఉన్న గన్‌మెన్లనూ సమగ్రంగా విచారించలేదు. సాంకేతిక ఆధారాలు, ఇతర నిందితుల ప్రస్తావన లేకుండా.. 88 రోజులకు 2022 ఆగస్టు 22న పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీటును న్యాయస్థానం తిరస్కరించింది. 2023 ఏప్రిల్ 14న అనుబంధ ఛార్జిషీట్ వేశారు. కావాలనే గడువులోగా ఛార్జిషీట్ వేయకుండా నిందితుడికి బెయిల్ వచ్చేలా అప్పటి ఎస్పీ, డీఎస్పీలు సహకరించారన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఈ కేసు దర్యాప్తును సిట్‌కు అప్పగించాలన్న వాదన దళిత వర్గాల నుంచి వినిపిస్తోంది.

# కాంగ్రెస్‌ది త్యాగాల చరిత్ర

- మొదటి పేజి తరువాయి
అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడీ ఛార్జిషీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని పదవికి అడ్డొస్తున్నారని భాజపా అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీని నరేంద్రమోదీ, అమిత్‌షాలు పక్కనపెట్టారని ఆరోపించారు. మతం ముసుగులో దేశ ప్రజలను భాజపా మభ్యపెడుతోందని, భవిష్యత్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ధర్నాలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, నాయకులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో ఐటీ హబ్

- మొదటి పేజి తరువాయి
శ్రీనివాసరెడ్డి సీఎస్ శాంతికుమారి, పరిశ్రమలు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పలు సొసైటీలకు దాదాపు 200 ఎకరాలను గతంలో ప్రభుత్వం కేటాయింపులు చేయగా.. ఇటీవల సుప్రీంకోర్టు వాటిని రద్దు చేసిందని అధికారులు తెలిపారు. ఈ భూమి పక్కనే పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు చెందిన మరో 250 ఎకరాలు ఉండటంతో ఇక్కడ ఐటీ నాలెడ్జి హబ్ అభివృద్ధి కోసం మొత్తం 450 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. “గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన చేయడంతో.. క్రమంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ రూపుదిద్దుకుంది.

ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులోనూ హైదరాబాద్ భాగస్వామిగా ఉంది. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీతో వేగంగా వస్తున్న మార్పులనూ హైదరాబాద్ ఐటీ రంగం అందిపుచ్చుకోవాలని సంకల్పించాం” అని మంత్రుల కమిటీ తెలిపింది.

# పిటిషన్లపై తేలేదాకా... తుది నియామకాలను ఖరారు చేయొద్దు

- మొదటి పేజి తరువాయి
పిటిషనర్లు లేవనెత్తిన పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. అదేవిధంగా రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేస్తే మార్కులు తగ్గిన అభ్యర్థిని ప్రతివాదిగా చేర్చాలని, పిటిషనర్లు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారు, వారి హోదాలతో పూర్తి వివరాలను సమర్పించాలని సైతం స్పష్టంచేసింది. అయితే, కోర్టును తప్పుదారి పట్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరుపక్షాలను హెచ్చరిస్తూ విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. గ్రూప్–1 పరీక్ష మూల్యాంకనంలో తప్పులు జరిగాయని ఈ వ్యవహారంపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ ఎం.పరమేశ్ మరో 19 మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపిస్తూ... 563 పోస్టులకు రెండు సెంటర్ల నుంచే 71 మంది ఎంపికయ్యారని, వీరు మొత్తం ఎంపికైన వారిలో 12.62% ఉండటం సందేహాలకు తావిస్తోందన్నారు. ఒక అభ్యర్థికి 482 మార్కులు రాగా రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేస్తే 422 మార్కులు వచ్చాయని చెబుతున్నారన్నారు. జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించడానికి కంప్యూటర్‌లో మార్పులు చేశారన్నారు. అడిగితే ఫోర్జరీ అని చెబుతున్నారని, దానిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. మెయిన్స్‌కు 21,075 మంది హాజరయ్యారని, తరువాత తుది జాబితా 21,085 అన్నారని, అదనంగా వచ్చిన 10 మందిపై స్పష్టత కావాలన్నారు. ఉర్దూలో 9 మంది పరీక్ష రాశారని ప్రకటించి, తర్వాత 10 మందిగా చెప్పారన్నారు. దేశంలోని వివిధ ప్రభుత్వ కళాశాలల నుంచి నిపుణులైన ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయిస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ... 2004లో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ పి.నర్సయ్యను ఎందుకు ఎంపిక చేసుకుందని ప్రశ్నించారు. మల్లిక్ అనే ప్రొఫెసర్ ప్రైవేటు సంస్థ నుంచి కూడా వేతనం పొందుతున్నారన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌ల హాల్‌టికెట్ల నంబర్లు వేర్వేరుగా ఇచ్చారన్నారు. మొదట 45 సెంటర్లని చెప్పి... 46 సెంటర్లలో పరీక్షలు నిర్వహించారన్నారు.

**తప్పుడు వివరాలతో నియామకాలను అడ్డుకోవడానికే: టీజీపీఎస్సీ**

రీకౌంటింగ్‌తో మార్కులు తగ్గాయన్న ఆరోపణలు అవాస్తవమని, ఆ అభ్యర్థికి మొదట 422.5 వచ్చాయని, రీకౌంటింగ్‌లోనూ అంతే వచ్చాయని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది పి.రాజశేఖర్ తెలిపారు. అయితే మార్కులు 49 వస్తే 69, 77 వస్తే 87, 62.5 వస్తే 82.5 ఇలా ఫోర్జరీ చేశారని, దీనిపై విచారణ ప్రారంభించి, షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. పిటిషనర్లలో 20 మందిలో 19 మంది ప్రభుత్వ ఉద్యోగులేనని, వారు ఎక్కడ పనిచేస్తున్నారన్న వివరాలను సమర్పించలేదన్నారు. 2014 నుంచి నియామకాలు జరగలేదని, ఉద్యోగాలున్న ఈ పిటిషనర్లు నిరుద్యోగులకు అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. హాల్‌టికెట్ల నంబర్లు మారినప్పటికీ... మెయిన్స్‌లోని ప్రతి హాల్‌టికెట్‌లో ప్రిలిమ్స్ హాల్‌టికెట్ నంబరును పేర్కొన్నామన్నారు. 5 లక్షల మంది ప్రిలిమ్స్ రాయగా, 21 వేల మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారని, వీరికి వరుస నంబర్లు కేటాయించడానికి వీలుగా మెయిన్స్‌కు ప్రత్యేక సీరియల్ ఇచ్చామన్నారు. పరీక్ష కేంద్రాల నుంచి తీసుకున్న ప్రాథమిక సమాచారం మేరకు 21,075 మంది రాసినట్లు వచ్చిందని, అయితే బయోమెట్రిక్ ఆధారంగా కచ్చితమైన వివరాలు తెప్పిస్తే సంఖ్య 21,085కు పెరిగిందన్నారు. మీడియాకు వివరాలు ఇవ్వడానికి మొదట ఇలా ప్రాథమిక సమాచారం తెప్పిస్తామన్నారు. ఒక సెంటర్‌లో దివ్యాంగులకు అనుకూలంగా లేకపోవడంతో వారికి అనుకూలంగా మరికొన్ని సెంటర్లను పరిశీలించి అదనంగా ఒక సెంటర్‌ను పెంచినట్లు తెలిపారు. కోఠి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన రెండు సెంటర్ల నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారన్న దానిపై స్పందిస్తూ... సెంటర్ 18లో 792 మంది పరీక్ష రాయగా 39 మంది, సెంటర్ 19లో 864కి 32 మంది ఎంపికయ్యారని, ఇది 4 శాతానికంటే తక్కువేనన్నారు. ఇదే సెంటర్‌లో మిగిలిన అభ్యర్థులెవరూ అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేయలేదన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కోఠి మహిళా కళాశాలలో ఇన్విజిలేటర్లు, సిబ్బంది అంతా మహిళలే కావడంతో కాలేజీ అభ్యర్థన మేరకే అక్కడ కేవలం మహిళలకే కేటాయించినట్లు తెలిపారు. సెంటర్లలో టాయిలెట్‌లను వినియోగించాల్సి ఉంటుందని, అక్కడ పురుషులను అనుమతిస్తే రహస్య కెమెరాలు వంటి సమస్యలు తలెత్తకుండా కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. సెంటర్లను కలెక్టర్లు ఎంపిక చేస్తారన్నారు. ఇక మెయిన్స్‌లో పురుషులకంటే స్త్రీలు మెరుగ్గా పరీక్ష రాశారని తేలిందన్నారు. ఆర్‌సీ రెడ్డి స్టడీసర్కిల్‌లో పనిచేస్తున్న జి.ఎ.మల్లిక్‌ను మూల్యాం కనం కోసం నియమించారన్న ఆరోపణ అవాస్తవమని, ఆయన చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేసిన నర్సయ్య అనుభవాన్ని దృష్టిలో ఉంచు కుని మూల్యాంకనం నిమిత్తం తీసుకున్నామని, పదవీ విరమ ణ చేసినవారు మూల్యాంకనం చేయకూడదన్న నిబంధన ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. ఒక పార్టీకి చెందిన వ్యక్తి మా ట్లాడిన అంశాలే పిటిషన్‌లో ఉన్నాయని, పిటిషనర్లు వారికి జరిగిన నష్టం ఏమిటో చెప్పలేదన్నారు. ఇరుపక్షాల వాదనల ను విన్న న్యాయమూర్తి... నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్‌ల పరిశీలన కొనసాగించవచ్చని, పిటిషన్‌లపై తేలేదాకా తుది నియామకాలు చేపట్టరాదంటూ ఉత్తర్వులిస్తూ విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు.

## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. “కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం” అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. “విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది” అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, “ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?” అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

2029 తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జైలులోనే ఉంటారని కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దం కి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పదవీకాలం 2029 వరకేనని అన్నారు. ఆ తర్వాత ఆయనను తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెడుతోందని దయాకర్ ఆరోపించారు. “ఏయ్ మోదీ, బీజేపీ మోదీ, బ్రిటిష్ వారికే భయపడని కాంగ్రెస్ ఇది. బీజేపీకి భయపడుతుందని ఎలా అనుకుంటున్నారు? మోదీ, అమిత్ షా కేడీలు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మీద వీరు కక్ష కట్టారు” అని తీవ్రంగా విమర్శించారు. స్వతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. సెంటు భూమి, ఇల్లు కూడా లేని గాంధీ కుటుంబం మీద కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక మోదీపై కేసు పెట్టి జైలుకు పంపలేమా? అని ప్రశ్నించారు. దొంగతనం చేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై కేసులు పెడతారా అని ధ్వజమెత్తారు. మోదీ వంటి నాయకుడిని ఆరెస్సెస్ దేశానికి ఇచ్చిందని విమర్శించారు. ఆరెస్సెస్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుంటే, మోదీ ద్వేషం పంచుతున్నారని వ్యాఖ్యానించారు. విడగొట్టే మోదీని తరిమికొట్టేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మోదీ ప్రజాస్వామ్య ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు వస్తేనే బీజేపీ భయపడుతోందని, ఇక గెలిస్తే ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజి తరువాయి
సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయ సాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరు కాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తాననేది తెలియ జేస్తానని చెప్పారు. మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు... బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు

- మొదటి పేజి తరువాయి
అయితే రాజీనామా చేసేవారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారని, నిందిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక స్ఫూర్తి అవసరమని హితవు పలికారు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ కుంభకోణం వెలుగులోకి రావాలంటే ఆర్బీఐ కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సీబీసీ, సీబీఐ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదనను తాను విన్నానని, వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ–రేసింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసినప్పుడు, తాను విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని స్పష్టంగా చెప్పానని, కానీ అధికారులను బలిపశువులను చేయలేదని అన్నారు. ఈ విషయంలో విధానపరమైన నిర్ణయానికి బాధ్యత తనదేనని అన్నారు. మంచి జరిగితే తనది, చెడు జరిగితే అధికారులది అని చెప్పే సంస్కృతి తనకు లేదని అన్నారు. హెచ్‌సీయూ భూవివాదంపై రేవంత్ రెడ్డి కూడా అదే విధంగా స్పందించాలని కోరారు. తనది కాని భూమిని తాకట్టు పెట్టి టీజీఐఐసీ రుణం తీసుకోవడం తప్పు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అధికారులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేను హోంమంత్రిని అయినా మా అమ్మాయి భద్రత పట్ల ఆందోళనగానే ఉంటుంది: అనిత

- మొదటి పేజి తరువాయి
గురించి భయపడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. విశాఖపట్నంలో మంగళవారం ‘మహిళా రక్షణకు కలసికట్టుగా’ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి అనిత మాట్లాడారు. “ప్రస్తుతం పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయంటే.. సాయంత్రం 6 గంటల తర్వాత ఆడపిల్లల్ని బయటకు పంపాలంటేనే భయమేస్తోంది. నేను రాష్ట్ర హోంమంత్రి పదవిలో ఉన్నాను. అయినా సరే, నా పిల్లలు ఎక్కడికైనా వెళ్తే వెంటనే లైవ్ లొకేషన్ షేర్ చేయమని అడుగుతాను. సమాజంలో పరిస్థితులు అంత దారుణంగా తయారయ్యాయి” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**పోక్సో కేసులపై ఆందోళనకర గణాంకాలు**

రాష్ట్రంలో నమోదవుతున్న పోక్సో కేసుల గణాంకాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అనిత తెలిపారు. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్నవారిలో ఎక్కువ మంది యువత, మైనర్లే ఉండటం విచారకరమన్నారు. “పోక్సో కేసుల్లో పట్టుబడుతున్న నిందితుల్లో దాదాపు 60 శాతం మంది 18 ఏళ్ల లోపు వారే ఉంటున్నారు. మరో 20 శాతం మంది 20 ఏళ్ల లోపు వయసు వారు ఉంటున్నారు. అంటే మొత్తం నిందితుల్లో 80 శాతం మంది 20 ఏళ్ల లోపు వారే” అని మంత్రి గణాంకాలను వివరించారు.

**యువతలో మార్పు రావాలి**

యువతలో నేర ప్రవృత్తి పెరగడం, మహిళల పట్ల గౌరవం తగ్గడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హోం మంత్రి అనిత అన్నారు. దీని కోసం విద్యాసంస్థల్లో పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ నందు వీడ్కోలు కార్యక్రమం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,భద్రాచలం మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ నందు తృతీయ సంవత్సరం విద్యార్థులకు జూనియర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు....
విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు డైరెక్టర్ వెంకటరమణ గారు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు డిగ్రీ మూడు సంవత్సరాలు ఇష్టపడి కష్టపడి చదివినట్లయితే 40 సంవత్సరాల జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూలంగా మలుచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు...

# ఆటో రిక్షా యూనియన్ లీడర్లు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఐటిడిఏ పిఓ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 17,
పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు, 150 సంవత్సరాల ముందు వారి జీవనశైలి కట్టుబాట్లు నేటి తరానికి తెలియజేసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియం ను భక్తులకు, పర్యాటకులకు తెలియజేసి, వారు మ్యూజియమును సందర్శించే విధంగా భద్రాచలం ఆటో డ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని మ్యూజియం అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనం లో భద్రాచలంలోని ఆటో రిక్షా యూనియన్ లీడర్లు, డ్రైవర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి కొన్ని సూచనలు ఇస్తూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు పర్యాటకులు తప్పని సరిగా పర్ణశాల, పాపికొండలు చూడడానికి వెళ్లడానికి మొగ్గుచూపుతారని అంతకంటే ముందు గిరిజన సాంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్ మ్యూజియం చూసే విధంగా భక్తులకు తెలియజేయాలని అన్నారు. ట్రైబల్ మ్యూజియం లో పాత తరం కళాఖండాలతో పాటు వారి వ్యవసాయ పద్ధతులు, గిరిజన వంటకాలు, పాత కాలపు ఇండ్లు వెదురుతో తయారు చేసిన వివిధ కల్చర్ కు సంబంధించిన బొమ్మలు, పెయింటింగ్ చిత్రాలు అన్ని మ్యూజియం లో ఏర్పాటు చేశామని అన్నారు. గిరిజన కల్చర్ను అంతరించిపోకుండా ముందు తరానికి తెలిసే విధంగా అన్ని మౌలిక వసతులతో పాటు చిన్నపిల్లలకు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు, పాత తరం గిరిజనులు వేటాడే విల్లంబులతో ఆర్చరీ, నేటితరం యువకులు ఇష్టంగా ఆడుకునే బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు చేశామని, మ్యూజియం ను వేరే రాష్ట్రాల నుండి వచ్చేవారు మ్యూజియంను సందర్శించి వారి కల్చర్ యొక్క సారాంశాన్ని తెలుసుకొని పాతతరం గిరిజన వంటకాలు తనివి తీర చెవి చూసి సంతోషంగా వెళ్లేలా సంబంధిత ఆటో డ్రైవర్లు గురుతర బాధ్యత తీసుకోవాలని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల వద్ద అధిక రేట్లు వసూలు చేయకుండా నామమాత్రం రేట్లు తీసుకొవాలని అన్నారు.
అనంతరం గిరిజన మ్యూజియం నకు సంబంధించిన వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు తో పాటు ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు అందించి ఆటోరిక్షా లకు స్టిక్కర్లు అంటించారు.
ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# డి వి శంకర్రావును ఘనంగా సన్మానించిన మిమ్స్ డాక్టర్ బాలనర్సింహుడు.

- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు కు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకోగా, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన 72 సంవత్సరాలు వయసున్న మరియు బైపాస్ సర్జరీ చేయించుకున్న కూడా లెక్కచేయకుండా రెండు జిల్లాల బెంచ్ ప్రెస్ స్థాయి పోటీలలో డివి శంకర్రావు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీల కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించడం జరిగింది. ఈ బంగారు పతకం సాధించిన డివి శంకర్రావు ని మిమ్స్ హాస్పటల్ కి చెందిన డాక్టర్ బాల నరసింహుడు ఈరోజు సిటీ స్టైల్ జిమ్ లొ ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బైపాస్ సర్జరీ అయిన కూడా 72 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి 60 కేజీలు ఎత్తి బంగారు పతకం సాధించడం పట్ల వారు మిగతా వారి అందరి పట్ల ఆదర్శంగా నిలిచారు అని తెలిపారు. ఇది చాలా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ డాక్టర్ బాల నరసింహుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ నక్క కిషోర్ మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 17, రాష్ట్రం లో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.
భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇక నుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతి లో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవో కు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై అవగాహన సదస్సు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






ఏప్రిల్ 17 (సి కె న్యూస్) చేగుంట : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతిపై అవగాహన సదస్సు గురువారం నాడు జిల్లా పరిధిలోని మనోరాబాద్ లో ఏర్పాటు చేశారు. రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి, నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నూతన చట్టంపై అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేకమైన. కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వారు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అనంతరం భూ లబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రులు వర్చువల్ ద్వారా విక్షించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్టీవో జై చంద్ర రెడ్డి , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ కృష్ణమూర్తి, ఈ.ఈ పంచాయతీరాజ్ నరసింహులు, పిఏసిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డితో పాటు పలువురు రెవిన్యూ, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే..!



సికే న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం :బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.
పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.
సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూధన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా, మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు ఐటిసి పిఎస్పిడి సహకారం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,పుట్టుకతో వచ్చు తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉన్నదని, ఈ వ్యాధి తో బాధపడుతున్న వారికి రక్తం 20 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఎక్కించాల్సిన ఆవశ్యకత కలదని, అందుకని గిరిజనర సంక్షేమం మరియు పేద ప్రజల సౌకర్యార్థం ఐటిసి పిఎస్పిడి సంస్థ ప్రత్యేక కార్యక్రమం చేపట్టినారు. ఈ వ్యాధి నివారణ, నిర్ధారణ పరీక్షల కొరకు, ఐటిసి పిఎస్పిడి సారపాక వారు రూ. 5లక్షల విలువ గల 1800 కిట్లు (పరికరాలను) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం భద్రాచలం వారికి అందించినారు.వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ అందించిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, జనరల్ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డి. చెంగల్రావుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంను ఇదే విధంగా తదుపరి మూడు సంవత్సరాలు కొనసాగించవలెనని డా.ఎస్. ఎల్. కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కోరగా, వారు అందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపినారు.
అదే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణకు పూర్తిగా సహకారం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కి కృతజ్ఞతలు తెలిపినారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోఫర్సిస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ. 2000 లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డా.ఎస్.ఎల్. కాంతారావు కోరినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

- రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు.నియోజకవర్గ అభివృద్ధే నా ఏకైక లక్ష్యం.
- రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.
- వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాలలో పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.





సీకే న్యూస్ ఏప్రిల్ 17 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
రైతుల నిర్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం , దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు.
రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని తెలిపారు. మొరిగే కుక్కలు ఎప్పటికీ మొరుగుతూనే ఉంటాయని వాటి నోర్లు మూయించే సమయం దగ్గర్లోనే ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ బొడ్డు లెనిన్ ,వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం...

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం
- నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్-17:** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు.
ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు.
భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు.
పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు.
సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.
ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.
గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.
భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.
భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించిన ఇంచార్జ్ కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -17**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు.
గురువారం నేలకొండపల్లి మండలం నాచేపల్లి రైతు వేదికలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావియ్యకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్య లు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.
భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందన్నారు.
హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.
గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 113 దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు, రశీదులు అందజేశారు.
రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఏ ఏ సమస్యలు ఎక్కువగా వస్తున్నవి అడిగి తెలుసు కున్నారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సమస్య పరిష్కారంపై భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## .నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్. రాములు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి...



**సికె న్యూస్ ప్రతినిధి :** పెనుబల్లి మండలం - బ్రమ్మలకుంట గ్రామం లో దడ్డు రకం వరి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతుల పంట కు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి .. తెలంగాణ రాష్ట్ర ముఖ్య. మంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ .. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మరియు పెనుబల్లి మండలం, రైతు సోదరులు,బ్రమ్మలకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు..

## .నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్.
తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.



## నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి......

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ముదిగొండ ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ముదిగొండ, ఏప్రిల్ -17:** నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.
గురువారం ఇంచార్జి కలెక్టర్, ముదిగొండ మండల ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు.
ముదిగొండ మండలంలో ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం క్రింద ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసి, ఎంబీసీ అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా 3280 దరఖాస్తులు, ఆఫ్ లైన్ ద్వారా 1955 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు మొత్తం 1243 దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేసామని ఎంపీడీఓ శ్రీధర్ స్వామి ఇంచార్జీ కలెక్టర్ కు వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువు లోగా మిగిలిన దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.
నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా యువతకు ఉపాధి దొరికేలా యూనిట్ల ఏర్పాటు జరగాలని, ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉండాలని అన్నారు.
లాభసాటి యూనిట్లను గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకే రకమైన యూనిట్లు అధికంగా గ్రౌండ్ కాకుండా జాగ్రత్త వహించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అర్హులను ఎంపిక చేసిన తర్వాత వారికి అవసరమైన శిక్షణ అందించిన తర్వాత యూనిట్ గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. మనం తిరస్కరించే దరఖాస్తుకు గల కారణాలను సైతం తెలియజేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.
ఇంచార్జి కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల తహసిల్దార్ సునీత ఎలిజబెత్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కల్లూరు మండలం లో " జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ " కార్యక్రమం

- రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేసిన.. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ....




**సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు మండలం –** కల్లూరు వ్యవసాయ కమిటీ మార్కెట్ యాడ్ లో – ఏఐసీసీ పిలుపు మేరకు కల్లూరు లో కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో " జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువల్ల దుర్గా ప్రసాద్ మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ..ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ దేశం లో మరియు రాష్ట్ర%శీ% లో మత విద్వేష పార్టీ లను ముఖ్యం గా దేశం లో బీజేపీ పార్టీ ని తరిమికొట్టాలి అని తెలిపారు... దేశ స్వాతంత్ర యోధుడు మహాత్మా గాంధీజీ ని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కలారాస్తున్న తరుణం లో నేటి సమాజం లో మనం అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ, గ్రామాన గడప గడపకు దేశ గొప్పతనం, మహనీయులు త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు ప్రజల్లో కీ తీసుకురావాలి అని పిలుపునిచ్చిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్..తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సహకారం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు.. ఇలా మరెన్నో విషయాలు గురించి మాట్లాడటం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి అని కార్యకర్తలకు తెలిపారు... సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో గెలిచిన 15 నెలలు కాలం లోనే 800 కోట్లు రూపాయలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం మాములు విషయం కాదు అని తెలిపిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ . జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఎలా నిర్వహించాలి అని దిశా నిర్దేశం చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో ప్రతిజ్ఞ చేపించిన దుర్గా ప్రసాద్ , ఎమ్మెల్యే రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ ..ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా,కల్లూరు ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మరియు కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు ఎం బి గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ కుతుంబాక సునీల్ కుమార్ డైరెక్టర్ కుటుంబరావు పాల్గొని ప్రసంగించారు . భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. విద్యార్థులు వారి గమ్యాన్ని చేరుకోవడానికి మంచి ఫలితాలు సాధించాలని కోరారు . ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థి మల్సూర్ నీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు . అనంతరం పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ లు అందించారు . కార్యక్రమంలో విద్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలతో హెూరెత్తించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు సురేష్ , సీతారాములు అధ్యాపకులు జయప్రద , భద్రం , చంద్రశేఖర్ , రాజేష్ , శ్రీనివాస్ , సౌమ్య , జ్యోతి , నాగమణి , ఉమా శంకర్ , ఉపేందర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు .

## రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన నాగా సీతారాములు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,** మే నెల ఒకటో తేదీ నుండి 31 తేదీ వరకు 3 ఇంక్లైన్ లో నెలరోజుల పాటు నిర్వహించే రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని టీపీసీసీ సభ్యులు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగా సీతారాములు గురువారం సందర్శించారు. క్రీడా ప్రాంగణానికి కావలసిన సదుపాయాలు వేసవి శిక్షణలో పాల్గొనే బాల, బాలికలకు కావలసిన క్రీడా పరికరాలు పలు అంశాల గురించి నాగా సీతారాములు శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బాల, బాలిలకు శిక్షణలో కావలసిన అవసరాల గురించి గ్రౌండ్ లో మెరుగైన వసతుల కోసం జిల్లా క్రీడా అధికారి ఏం పరందామ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకెళ్తానని, ఇప్పటికే కలెక్టర్ జిల్లాలోని క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని వారి చొరవతో రెజ్లింగ్ శిక్షణ మ్యాట్స్ కూడా శాంక్షన్ చేయడం జరిగిందని అవి త్వరలోనే వేసవి శిక్షణ శిబిరానికి అందే అవకాశం ఉందన్నారు. మే 1 నుండి ప్రారంభంకానున్న రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో బాల, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని నాగా సీతారాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ ఆదినారాయణ, కోచ్ లు టీ తరుణ్, పి నిహారిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ నాయకులు బొబ్బలు వెంకట్ యాదవ్, సోషల్ మీడియా సాయి చంద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రంలో ఆఖరి వడ్ల గింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది....

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ...

**సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు మండలం –** పుల్లయ్య బంజర్ గ్రామం– పుల్లయ్య బంజర్ గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం ను పరిశీలించిన సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో సీసీ ద్వారా రైతు పంట మరియు కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి. అక్కక్కడ అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యం వివరాలు అధికారులు, రైతులు ద్వారా తెలుసుకొని ప్రస్తుత పరిస్థితి ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి తెలియజేసారు. అనంతరం పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో రోజుకు 8 లారీలు లోడు కొనుగోలు జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.. బీఆర్ ఎస్ పార్టీ బోగస్ ప్రచారాలు నమ్మద్దు.. వరి కొనుగోలు కేంద్రం లో చివరి వరకు వున్న ఆఖరి ధాన్యం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గత సీజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఖాతాల్లో వేసిన బోనస్, పంట డబ్బులు చూసుకోండి అని బీఆర్ ఎస్ పార్టీ కీ చురకలు అంటించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అని.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులు ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు.. రైతుల సంక్షేమానికి అనేక



పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, తుమ్మలకి, పొంగులేటి కి రైతులు తరుపున ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ .. ...ఈ కార్యక్రమ%శీ% లో కల్లూరు ఏ ఎమ్ సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మరియు కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# కొత్తగూడెం రీజియన్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారుల తో సమీక్ష సమావేశం.

- జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్, పిఎం, వెల్ఫేర్ కవితా నాయుడు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,** సింగరేణి సంస్థ సి%డ%ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలోని పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించబోయే సమీక్షా సమావేశములలో భాగముగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం, వెల్ఫేర్ కవితా నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం, వెల్ఫేర్ కవితా నాయుడు కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, కార్పొరేట్ ఏరియాల వారిగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కోర్టు కేసులు, ఉద్యోగుల పదోన్నతులు, కారుణ్య నియామకాలు పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. ముఖ్యముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని, అలాగే వెల్ఫేర్ కి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం, వెల్ఫేర్ కవితా నాయుడు తో పాటు, ఏజిఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు ఎస్.రమేశ్, ఎస్.వరప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, జి.వి.మోహన్ రావు, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్ ముకుంద సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ సివివిఎస్ మూర్తి, ఎల్.తిరుపతి కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మేము సైతం..

అధ్యాపకులు నిరసనకు మద్దతుగా విద్యార్థులు ఆందోళన




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టర్ అధ్యాపకులను అదేవిధంగా పార్ట్ టైమర్లను కాంట్రాక్టు గా అప్గ్రేడ్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన అధ్యాపకుల ఆందోళనకు మద్దతుగా విద్యార్థులు నిలిచారు. స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల ఎదుట పీజీ, వ్యాయామ ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ

కాకతీయ యూనివర్సిటీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం అక్రమంగా తెచ్చిన జీఓ 21కి వ్యతిరేకిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల తీర్చిదిద్ది సమాజాభివృద్ధిలో కీలకంగా మారిన విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికల క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకుండా నేరుగా నియామకాలు చేపట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. పిడిఎస్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మంద సురేష్, మస్తాన్లు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించే వరకు కాంట్రాక్ట్ అధ్యాపకులు, విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని అన్నారు. నిరసన దీక్షలో కూర్చున్న అధ్యాపకులకు ఈ సందర్భంగా వారు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకొని ఏళ్ల తిరుపడి పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ చేసిన అనంతరమే కొత్త వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిలు సమైక్య, వెంకటేష్, సురేష్ ఠాగూర్ పాల్గొనగా దీక్షా శిబిరంలో అధ్యాపకులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, మధు, రాజీవ్ రాజ్, లక్ష్మి హరిత, రమ కూర్చున్నారు .

# .నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 17.** కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకురాలు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర రెడ్డి.

కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

# పర్యాటకులతో కలకలాడుతున్న ట్రైబల్ మ్యూజియం.


**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 17,**ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంకు పర్యాటకుల తాకిడి ఎక్కువవుతున్నదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.

గురువారం ఆయన మ్యూజియం సందర్శనకు పర్యాటకులు వస్తున్న వివరాలను సంబంధిత మ్యూజియం నిర్వహకులను ఫోన్ ద్వారా తెలుసుకున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ముఖ్యంగా మంచినీరు అందుబాటులో ఉంచాలని, మ్యూజియం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించి నందున పిల్లలు విద్యుత్ దీపాలను ముట్టకుండా చూడాలని, తినుబండారాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద శుభ్రంగా ఉంచాలని నిర్వాహకుల కు తెలియజేశారు. పాఠశాల పిల్లలకు మినిమం ఛార్జీతో ప్యాకేజీ ఏర్పాటు చేసినందున పిల్లలను వరుస క్రమంలో మ్యూజియంలోకి వెళ్లే విధంగా చూడాలని, గిరిజన కల్చర్ కు సంబంధించిన అన్ని వివరాలు పిల్లలకు తెలియజేయాలని అలాగే క్రీడా స్థలంలో ఆటలు ఆడుకునే పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గురువారం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల పట్ల సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని మ్యూజియమును సందర్శించడం అయిపోగానే సురక్షితంగా వారి పాఠశాలలకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు.



# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి.

- ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- అందరికీ అండగా ఉంటాం... బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి.
- పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశంలో మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి




**సికె న్యూస్ ప్రతినిధి పాలేరు:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకం లో జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల ఐదువందల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పాలేరు లోఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.
ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరావు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను అందించిన ఎస్సై కొండలరావు ....



**తల్లాడ ఏప్రిల్ 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ ఎస్సై బి. కొండలరావు క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను గురువారం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆశక్తి చూపాలని తద్వారా వారిలో క్రీడా నైపుణ్యత పెరగడమే కాకుండా దేహ దారుఢ్యత మరియు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని. ముఖ్యంగా క్రికెట్ క్రీడ నేడు ప్రపంచ క్రీడల్లో ముఖ్యమైనదిగా ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయంగా పేరొందిన క్రీడలో నైపుణ్యత సంపాదిస్తే వారి జీవిత విలువలు మరింత పెరుగుతాయని ఈ సందర్భంగా ఆయన సూచించారు.అనంతరం క్రీడాకారులు ఎస్సై ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ కానిస్టేబుల్ బాలాజీ,క్రీడాకారులు సురేష్,రాము పెంటు, నాగి,బద్రి,రవి,సూరి తదితరులు ఎస్సై ను సన్మానించిన వారిలో ఉన్నారు..

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి





**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ 17 :** క్రికెట్ ఆడుకుంటామని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు రాజీవ్ గృహకల్ప సమీపంలోని మృత్యువాత పడి కనిపించారు. స్థానికులు, అర్బన్ పోలీసుల కథనం ప్రకారం ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన బెన్విత్ (14), కిరణ్ (14) లు స్నేహితులు. ఒకే ప్రాంతంలో నివాసము ఉండటమే కాకుండా స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. పిచ్చిలో సైతం పోటీ పడుతూ ముందుండేవారు. క్రికెట్ ఆడుకునేందుకు వెళ్తున్నామని ఇంట్లో వారికి చెప్పి దానవాయిగూడెం సమీపంలో రాజీవ్ గృహకల్ప సమీపంలోని మున్నేరు వాగులో ఈతకు వెళ్లారు. లోతులకు వెళ్లడంతో నీట మునిగి గల్లంతయ్యారు. వారిని రోడ్డుకు తెచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న అర్బన్ పోలీసులు హృదయాలను పరిశీలించగా వారి వద్ద దొరికిన ఆధారాల ప్రకారంగా త్రీ టౌన్ ప్రాంతానికి చెందినవారుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి ఘటన స్థలానికి చేరుకొని జీవులుగా ఉన్న తమ పిల్లలను చూసి రోదించారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బంధువులు అక్కడికి వచ్చి సరదాగా గడిపే ఇరువురు ఇక లేకపోవడంతో వచ్చిన వారి రుద్రనాలతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి . పోస్ట్ మార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాణం పోయాక ఓదార్పు ఎవరికీ కావాలి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17,** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెంబడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్న అనుమతులు లేని హెూర్డింగ్స్. చుంచుపల్లి మండల పరిధిలో రుద్రంపూర్ నేషనల్ హైవే రోడ్డులో అక్రమంగా పంచాయతీల అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చిన రీతిగా వారు హెూర్డింగ్స్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రాణాలు పోయాక ఓదార్చే ఏం లాభం. ముందస్తుగా పంచాయతీలలో రుసుము చెల్లించి అనుమతుల తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడెక్కడో హాస్పటల్ ప్రారంభోత్సవాలు అయితే అడ్వటైజ్మెంట్ మాత్రం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవేమీ పంచాయతీ మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదు. రుద్రంపూర్ త్రీ ఇంక్లైన్ 14 నెంబర్ లక్ష్మీదేవి పల్లి ఇలా ఎక్కడపడితే అక్కడ హెూర్డింగ్స్ సొంతగా ఏర్పాట్లు చేసుకున్నారు వాటి నిర్వాహకులు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు హెూర్డింగ్స్ చూస్తూ రెప్పపాటు లోనే ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ముదిరాజ్ భవనం వద్ద హెూర్డింగ్స్ ఏర్పాటు చేశారు. వీటికి అనుమతులు ఉన్నాయా వీటివల్ల ఎవరికి ఉపయోగం పంచాయతీల కు మున్సిపాలిటీలకు ఆదాయం రాకుండా గండి కొడుతున్నారు. మరి పంచాయతీల కు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూర్చే ఇటువంటి వాటిపైన అధికారులు దృష్టి పెడితే బావుంటుంది. గతంలో పలు దినపత్రిక లో రెప్ప పాటు లోనే ప్రమాదాలు అనే టైటిల్ తో ప్రచురించినప్పటికీ ఆనాడు వెంటనే స్పందించిన అధికారులు హడావుడి చేసినారు తప్ప పూర్తిగా నియంత్రించలేకపోయారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి హెూర్డింగ్స్ ను పూర్తిగా తొలగించి రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా హెూర్డింగ్స్ తొలగించి ప్రాణాలు కాపాడాలని కోరుతున్న ప్రజలు. వీటిపై సింగరేణి అధికారులు రవాణా శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ఏ ఒక్క ప్రాణము కోల్పోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

- ప్రాణాలు పోకుండా సమస్యను పరిష్కరించాలి.
- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న హెూర్డింగ్స్
- అనుమతులు లేని హెూర్డింగ్స్ తో పొంచి ఉన్న ముప్పు.
- రెప్పపాటులోనే ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు.
- రవాణా శాఖ ఆర్ అండ్ బి అధికారులు సింగరేణి అధికారులు స్పందించాలి.
- అనుమతులు లేకుండానే హెూల్డింగ్స్ ఏర్పాట్లు.
- దారి పొడుగుతా ఉన్న అనుమతులు లేని హెూర్డింగ్స్ ను తొలగించాలి.
- అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూటింగ్స్ పై చర్యలు తీసుకోవాలి.

# విద్యార్థిని సెల్ఫీ వీడియో కళ్ళు తెరుచుకొని అధికారులు...

హెచ్ఎం నీ సస్పెండ్ చేయాలి

**కుల మతం బేధాలు లేకుండా విద్యార్థుల మధ్య ఐక్యత పెంచాలి.**

**విద్యార్థి నీతో ఎంక్వయిరీ చేసిన విషయాల్ని బహిర్గతం చేయాలి.**

**గర్ల్స్ ఆశ్రమ పాఠశాలల్లో లేడీ హెచ్ఎం నే నియమించాలి.**

**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించాలి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17,** రామచంద్రన్నపేట ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటనపై విద్యార్థి ,ఆదివాసి సంఘాలు స్పందిస్తూ విద్యార్థిని స్వగ్రామానికి వెళ్లి విద్యార్థిని విచారించడం జరిగింది. విద్యార్థిని. నాగజ్యోతి చెప్పిన వివరాల ప్రకారం నేను పెట్టిన వీడియో చూసి స్పందించిన ఐటీడీ అధికారులు మా ఇంటికి డిడి మేడం డి సి డి ఓ మేడం ఏ టి డి ఓ అధికారి వాళ్ళు నన్ను విచారణ చేయడానికి మా ఇంటికి వచ్చినారు. నన్ను వీడియో ఎలా చేశావు ఎవరన్నా చేయించారా నువ్వే చేసావా నీకు ఏవి ఇబ్బంది ఉన్నది నిజం చెప్పు అని నన్ను అడిగారు. నేను వీడియోని తీసి పెట్టింది వాస్తమని ఎవరు బలవంతంగా తీయమని నాకు చెప్పలేదని నేను ఆ వీడియోని అందరికీ అందజేయాలని ఆలోచన తో చేశానని నన్ను కులం పేరుతో ఇబ్బంది పెడుతున్నారని నేను డిడి కి చెప్పాను అనేక సందర్భాల్లో నన్ను తిడుతున్నారని ఇవన్నీ అందరికీ తెలియాలని ఈ వీడియోని లీడ్ చేశానని వాళ్ళకి చెప్పాను మేడం వాళ్ళు పదేపదే మార్చి మార్చి అడిగింది అడుగుతూ నన్ను కనిపించడం జరిగింది అయినా సరే నేనే వీడియో తీశాను నేను ఇబ్బంది పడ్డాను కాబట్టే నేను ఈ వీడియోని బయట పెట్టాను అని చెప్పాను. హెచ్ఎం పై ఏమి యాక్షన్ తీసుకుంటారో వేచి చూస్తున్నాను. పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్ , టి జి ఏ ఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు మల్లు, దొర ఎస్ ఎఫ్ ఐ సండ్రా ఉపేందర్ నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచాలని కుల మతం భేదం లేకుండా అందరికీ ఒకే విద్యని అందించాలని విద్యార్థులకు కులాలతో కూడిన విద్యను కాకుండా నాణ్యమైన విద్యని స్వచ్ఛమైన విద్యని విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచే విద్యని కులాల పేరు లేకుండా విద్యని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు నిన్న జరిగిన ఘటనపై ఐటిఐ అధికారులు వచ్చి విద్యార్థులని విచారణ చేశారని వివరణ అడిగితే పొంతనలేని సమాధానం చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారని వారు అన్నారు. విద్యార్థిని ఇంటికి వెళ్లి జరిగిన ఘటనపై వివరణ తీసుకొని పూర్తిస్థాయి విచారణ చేయకుండానే వెళ్లిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ నాయకులు అడిగినప్పుడు విద్యార్థిని ఒక్కొక్క సమాధానం చెబుతుందని వారంటూ హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి అధికారులు హాస్టల్ రాకుండా వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని నాయకులు విమర్శించారు. ఐటిడిఏ పై అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని సమస్య జరిగినప్పుడు తోతూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు కాబట్టి మళ్ళీ మళ్ళీ సమస్యలు పురాణావతం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు ఎంక్వయిరీ చేసిన విషయాలని బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు రోజుల కిందట జరిగిన ఘటనపై పూర్తి సమాచారం హెచ్ఎం ఇవ్వకుండా ప్రవేట్ పంచాయతీ చేసి అగ్రిమెంట్ రాసుకొని ప్రవేట్ పంచాయతీకి హెచ్ఎమ్ కూడా వెళ్లడం దారుణమైన విషయమని వారన్నారు ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ హాస్టల్లో సమస్య వచ్చినప్పుడు పై అధికారులకు తెలియజేయకుండా ఆ విషయాన్ని అక్కడే కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తూ కాలం గడుపుతున్న హెచ్ఎం పై ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకుంటారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థిని సెల్ఫీ వీడియో విచారణ పూర్తి స్థాయిలో చేసి వేగవంతంగా సమస్యని పరిష్కారం చేయాలని వారు ఐటిడిఏ అధికారులని డిమాండ్ చేశారు. గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో అనేక సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలు ఆదివాసి సంఘాలు బాయ్స్ టీచర్స్ ని ఉంచకూడదని చెప్పినప్పటికీ అదే పద్ధతిలో ఐటిఐ అధికారులు కొనసాగించడం వలన ప్రతిసారి ప్రతి హాస్టల్లో సమస్యలు తలెత్తుతున్నాయని సాయంత్రం 6 దాటితే హాస్టల్లో బాయ్స్ టీచర్స్ ని ఉంచకుండా ప్రధాన బాధ్యత లల్లో నియామకాలు లేకుంటే సమస్యలు జరగకుండా ఉంటాయని వారు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఐటీడీఏ అధికారులు స్పందించి హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని, గర్ల్స్ హాస్టల్ లో గర్ల్స్ హెచ్ఎం ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. నారాయణరావు పేట కురం బుర్రయ్య గ్రామ పెద్ద వివరణ.కులాలతో విద్యని కాకుండా అందర్నీ సమానంగా చూడాలని పిల్లల దగ్గర కులాల గురించి మాట్లాడొద్దని మరణమైన విద్య అందించి వారిని మంచి భవిష్యత్తు ఉండేలా ఎదిగేలా తయారు చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు దాసరి సాయన్న, విద్యార్థిని తల్లిదండ్రులు సురేషు ,పార్వతి, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్ని వెంటనే నెరవేర్చాలి

**ప్రజా సంక్షేమాలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండాలే**

**స్థానిక సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటాలకు సై.భూక్యా.వీరభద్రం,దుగ్గి. కృష్ణ**

**సికె న్యూస్ ప్రతినిధి కామేపల్లి ఏప్రిల్ 17.** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా. వీరభద్రం,జిల్లా నాయకులు దుగ్గి. కృష్ణ విమర్శించారు. సిపిఎం కామేపల్లి మండల విస్తృత స్థాయి సమావేశం కామేపల్లి మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేసానికి ముఖ్యఅతిధులుగా వీరభద్రం, కృష్ణ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో సమగ్ర సర్వేలు చేసి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధమని అన్నారు. గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయి ఉన్నాయని తక్షణమే ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం,అధికారులు స్పందించాలని అన్నారు. నేటి వరకు రైతులకు రైతు భరోసా రుణమాఫీ పూర్తి కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం ఎటువంటి షరతులు లేకోకుండా వెంటనే రైతు భరోసా రెండు పంటలకు ఒకే ధఫా ఇవ్వాలని, బ్యాంకులలో తీసుకున్న రెండు లక్షల రూపాయలను వెంటనే మాఫి చేసి కొత్త రుణాలు రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులు పక్షాన సిపిఎం పార్టీ నిలబడి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.సీతారామా ప్రాజెక్టు డిజైను మార్చి కొత్తడిజైను తో ప్రాజెక్టు నిర్మించి కారేపల్లి, కామేపల్లి ఏన్కూర్ మండలాలకు సాగు నీరు అందించాలని,కామేపల్లి మండలంలో సీతారామా ప్రాజెక్టు కాలువ భూనిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్థానిక సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆద్వర్యంలో పోరాటాలు,




ఆందోళన లకు సిపిఎం పార్టీ కార్యకర్తలతోపాటు సానుభూతి పరులు అభిమానులు కలిసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి బాధావతు శ్రీను,కిన్నెర. రామచంద్రయ్య, సకినాల శ్రీనివాసరావు,డేగల. రాంబాబు, వీరస్వామి, భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి.

**ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి.**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.**

**సికె న్యూస్ ప్రతినిధి:** వైరా మున్సిపాలిటీలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం బోడేపూడి భవనంలో బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో నివాస గృహాలు లేక పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకే గదిలో నాలుగు, ఐదు కుటుంబాలు నివాసం ఉంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పన్నులను పెంచడానికి మున్సిపాలిటీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని, పేద ప్రజలకు ఉపాధి, మౌలిక వసతులు కల్పించకుండా గతి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పేద కుటుంబ సంక్షేమాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వేంటనే పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల




రజిత, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, సంక్రాంతి నర్సయ్య, షేక్ నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

## ముఖ్యమంత్రి రేవంత్ మాటలను ఎమ్మెల్యేలు ఖాతరు చేయడం లేదా?

కాంగ్రెస్ లో ఎక్కడైనా స్వేచ్ఛ ఎక్కువ. మంత్రి పదవులు రాకున్నా, వచ్చినా వారు అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కుతారు. పార్టీ అధికారంలోకి రానంత వరకూ అంతా బాగానే ఉంటారు. వచ్చిన తర్వాత తమకు మంత్రి పదవి కావాలని మఠం వేసి కూర్చుంటారు. తాము ఏదో విజయం సాధించి వచ్చినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న బిల్డప్ లు ఇస్తారు. ఎవరు గెలిచినా అది పార్టీలో వ్యక్తిగత ప్రతిభ కాదు. గత ప్రభుత్వంపైన విసిగి వేసారిపోయిన ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్కసారి అవకాశమివ్వాలని, పాపం కాంగ్రెస్ అని దానికి అధికారాన్ని కట్టబెట్టారు. అది కూడా పూర్తి స్థాయిలో సీట్లు కూడా రాలేదు. అయినా సరే కాంగ్రెస్ నేతలు మాత్రం బిల్డప్పులకు తక్కువేమీ కాదు.

**మంత్రి పదవులు ఇవ్వకుంటే...?**

మంత్రి పదవులు ఇవ్వకపోతే ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తామని బెదిరిస్తుంటారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారు అయితే ఒకడగు ముందుకేసి తమకంటే మరో ముఖ్యమైన నేతలు ఎవరున్నారని ప్రశ్నిస్తారు. మల్ రెడ్డి లాంటి వారయితే మంత్రి పదవి ఇవ్వకుంటే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బ్లాక్ మెయిలింగ్ కు కూడా దిగుతున్నారు. ఇబ్రహీంపట్నంలో మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచి ఎన్నేళ్లయిందో ఆయనకు గుర్తుందా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. 2009 నుంచి ఆయన పోటీ చేస్తుంటే 2023లో మాత్రమే ఆయన గెలిచారు. ఆయన తనకు మంత్రి పదవి కావాలని కూర్చుంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

**ఎవరైనాఎలా పాలన చేయగలరు?**

ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి అందరికీ తెలిసిందే. కోమటిరెడ్డి పార్టీలు మారినా ఆయన మునుగోడు నుంచి గెలవలేకపోయారు. కానీ తాము అన్నదమ్ములం మంత్రి వర్గంలో ఉంటే తప్పేంటి? అని ప్రశ్నిస్తున్నారు. తాము క్రికెట్ లో పఠాన్ సోదరుల వంటి వారమని ఉదాహరణ చెప్పి మరీ వారి అనుచరులతో చిటికెలు వేయించుకుని సంబరాలు చేసుకుంటున్నారు. ఇలాంటి కాంగ్రెస్ నేతలతో ఏ ముఖ్యమంత్రి అయినా పాలనను ఎలా సజావుగా నడపగలరన్న ప్రశ్న మాత్రం అందరిలోనూ తలెత్తుతుంది. ఆశకు హద్దుండాలి. అధినాయకత్వమే మంత్రి పదవులను నిర్ణయిస్తుంది. ముఖ్యమంత్రి కేవలం కొన్ని పేర్లను మాత్రమే సిఫార్సు చేస్తారు. వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు. తీసుకోకపోవచ్చు.

**రేవంత్ మాటలను...**

తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ లు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద ఏ మాత్రం పనిచేయవన్నది అందరికీ తెలిసిందే. ఈరోజు నుంచి ఎమ్మెల్యేలను గ్రామాల్లో పర్యటించాలని చెప్పారు. జూన్ రెండో తేదీ వరకూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. తాను కూడా మే1 తేదీ నుంచి గ్రామాల బాట పడతానని చెప్పారు. అయితే కనీసం పది శాతం మంది ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి ఆదేశాలను ఖాతరు చేయలేదని తెలిసింది. కొందరు గ్రామాలకు వెళ్లి మమ అనిపించి వచ్చేశారు. గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రెండోసారి అధికారంలోకి రావడానికి వీలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినా వినేవారు లేరు. లెక్క చేసేవారు లేరు. ఇక ఈ పార్టీ ఎలా బాగుపడుతుందన్నది ఆ పార్టీ నేతలకే తెలియాలి. అందుకే కాంగ్రెస్ కు శత్రువులు ప్రజలు కాదు ఆ పార్టీ నేతలేనన్నది మరోసారి రుజువయ్యేటట్లుంది.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు

వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.



**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# గర్ల్ ఫ్రెండ్ రష్మిక.. బాయ్ ఫ్రెండ్ తో ఎప్పుడు..?



కాలాతీతమైన ఆకర్షణతో దివి వడ్త్యా రైజింగ్ స్టార్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న సినిమాలో ఉంది అంటే అది పక్కా పాన్ ఇండియా రిలీజ్ తో పాటుగా సూపర్ హిట్ అందుకోవడం ఫిక్స్ అని ఆడియన్స్ చెప్పుకుంటున్నారు. మొన్నటి వరకు సౌత్ సినిమాల్లో సత్తా చాటిన అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో బ్లాక్ బస్టర్స్ అందుకుంటుంది. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో రష్మిక స్టామినా ప్రూవ్ అయ్యింది. ఆ సినిమాల్లో రష్మిక ఉండటం సినిమాలకు కూడా లక్కీ అనిపించేలా క్రేజ్ తెచ్చుకుంది. ఐతే ప్రస్తుతం రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ తో పాటు కుబేర సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల తర్వాత మరో రెండు సినిమాలు లైన్ లో ఉన్నాయని తెలుస్తుంది. ఐతే రష్మిక గర్ల్ ఫ్రెండ్ సినిమాలో బాయ్ ఫ్రెండ్ వాయిస్ ఓవర్ అందించాడు. అదే బయట జనాలు చెప్పుకుంటున్నట్టుగా విజయ్, రష్మిక ఒకరిని ఒకరు ఇష్టపడుతున్నారు. విజయ్ గర్ల్ ఫ్రెండ్ రష్మిక అయితే.. ఆమె బాయ్ ఫ్రెండ్ విజయ్ దేవరకొండ అంటున్నారు. ఐతే వాళ్లిద్దరు మాత్రం ఈ విషయాన్ని కన్ ఫర్మ్ చేయట్లేదు. ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ రష్మిక ఆఫ్ స్క్రీన్ విషయాలు ఏంటన్నది పక్కన పెడితే ఆన్ స్క్రీన్ ఈ ఇద్దరి జోడీ చూడాలని ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలను కలిసి నటించిన విజయ్, రష్మిక ఆ తర్వాత మళ్లీ జత కట్టలేదు. ఐతే మళ్లీ ఈ ఇద్దరు కలిసి నటించే రోజు కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ దేవరకొండ రష్మిక ఇద్దరు కలిసి చేయాలనే ప్లానింగ్ లో ఉన్న సరైన కథ కుదరట్లేదని టాక్. ప్రస్తుతం విజయ్ కింగ్ డమ్ లో ఆల్రెడీ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. నెక్స్ట్ రవికిరణ్ కోలా డైరెక్షన్ లో సినిమాకు కీర్తి సురేష్ ని తీసుకున్నారని టాక్. ఐతే ఆ తర్వాత రాహుల్ సంకృత్యన్ డైరెక్షన్ లో విజయ్ దేవరకొండ చేయబోతున్న సినిమాలో రష్మిక నటించే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తుంది.ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ అని బయట రకరకాల వార్తలు వినపడుతున్నా వాటిని ఆపేందుకైనా ఇద్దరు కలిసి ఒకసారి నటిస్తే బాగుంటుందని అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఐతే గీతా గోవిందం సూపర్ హిట్ కాగా డియర్ కామ్రేడ్ ఫ్లాప్ అవ్వడం వల్ల ఈసారి చేసే సినిమా పక్కా సూపర్ హిట్ అవ్వాలనే ఉద్దేశంతో ఈ ఇద్దరు సరైన కథ కోసమే ఎదురుచూస్తున్నారని తెలుస్తుంది. మరి ఈ వెయిటింగ్ ఎన్నాళ్లు అన్నది చూడాలి.

సంప్రదాయ దుస్తుల్లో అలయ ఎఫ్ ఎలిగెంట్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది



# చరణ్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తున్న జాన్వీ



వరుస ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది జాన్వీ కపూర్. సాటి కథానాయికలతో పోలిస్తే జాన్వీ టూమచ్ బోలి గా చెలరేగిపోతోంది. అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా జాన్వీలోని అల్ట్రా గ్లామరస్ కోణం యువతరానికి స్పెషల్ ట్రీట్‌గా మారుతోంది. ఇటీవల లాక్మేవీక్ లో స్పెషల్ కాన్సెప్ట్ తో రక్తి కట్టించిన జాన్వీ కపూర్.. వేదికపై తనదైన గ్లామర్ ని ఎలివేట్ చేస్తూ మతులు చెడగొట్టింది. ఈ భామ బోల్డ్ షో సోషల్ మీడియాను బ్రేక్ చేసింది. ఇంతలోనే మరో యూనిక్ ఫోటోషూట్ తో రెచ్చిపోయింది. ఈ అల్ట్రా స్టైలిష్ అల్ట్రా గ్లామ్ ఫోటోషూట్ నుంచి వరుస ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో షేర్ అవుతున్నాయి.జాన్వీ టాలీవుడ్ లో అడుగు పెట్టాక మరింతగా రెచ్చిపోతోందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అయితే మామ్ శ్రీదేవికి ఉన్న ఇమేజ్ కి భిన్నమైన ఇమేజ్ ని జాన్వీ సొంతం చేసుకుంటోంది. క్లాసిక్ డే నటి శ్రీదేవి గ్లామరస్ పాత్రల్లో నటించినా.. ట్రెడిషన్ పరంగా హద్దులు దాటలేదు. కానీ జాన్వీ అందుకు భిన్నమైన ఇమేజ్ ని తెచ్చుకుంటోంది. ఒక్కోసారి ఈ భామ చెలరేగి గ్లామర్ ని ఎలివేట్ చేస్తుంటే తనను ఉర్ఫీ జావేద్ తో పోలుస్తున్నారు. జాన్వీకి సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ఈ భామ పోస్టింగులు రక్తి కట్టిస్తున్నాయి. జాన్వీ సోషల్ మీడియా పోస్టింగులపై యూత్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా చరణ్ అభిమానులు జాన్వీ బోల్డ్ నెస్ పై రకరకాల కామెంట్లతో విరుచుకుపడుతు న్నారు.

యంగ్ టైగర్ తో దేవర లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన జాన్వీ బుచ్చి బాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ సరసన క్రీడా నేపథ్య చిత్రం పెద్దిలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలైతే జాన్వీకి మరింత మంచి పేరొస్తుందని భావిస్తున్నారు. ఇందులో జాన్వీకి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో బుచ్చిబాబు అవకాశం కల్పించాడని చెబుతున్నారు.